

మంత్రుల వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

## సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

- జిల్లాలో 7.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- మరో 40 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలుకు అవకాశం
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు వెల్లడి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల సమీక్ష

నిజామాబాద్ అర్బన్, మే 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సాఫీగా సాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. యాసంగి ధాన్యం సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్‌లతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల స్థితిగతుల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు మంత్రులకు వివరించారు. యాసంగిలో జిల్లాలో 4.91 లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేయగా, సుమారు 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని తెలిపారు. దీనికి అనుగుణంగా ఈ సీజన్లో 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 7.92లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని తెలిపారు. ఈ నెల చివరి వారం నాటికి లక్ష్యానికి మించి మరో 35 వేల నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. 700 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 460 కేంద్రాలలో ధాన్యం సేకరణ నూటికి నూరు శాతం పూర్తయిందని, ప్రస్తుతం 260 కేంద్రాల ద్వారా కొనుగోళ్ల

మిగతా 8వ పేజీలో...

# రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం!





- జిల్లాలో కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులపై అధికారుల దృష్టి
- వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టిన యంత్రాంగం
- జిల్లాలో అదనపు సభ్యుల కోసం 93724 దరఖాస్తుల స్వీకరణ
- ఇప్పటికే 57368 దరఖాస్తుల పరిశీలన
- పాత కార్డుల్లో అదనపు సభ్యులను చేర్చిన అధికారులు

నిజామాబాద్, మే 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. దరఖాస్తులను పరిశీలించడంతో పాటు అర్హులైన వాటిని క్లియర్ చేస్తున్నారు. మండల స్థాయిలో ఆర్ఐలు, తహసీల్దార్లు తనిఖీలు చేసి సిఫారసు చేస్తుండగా జిల్లాస్థాయిలో పౌర సరఫరాల శాఖ అధికారులు వాటికి అనుమతులను మంజూరు చేస్తున్నారు. వీటితోపాటు ఇప్పటికే ఉన్న వాటిల్లో అదనం సభ్యులను చేర్చుతున్నారు. ప్రజా పాలన, నేరుగా దరఖాస్తు చేసుకున్నవాటిని పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేస్తున్నారు. వచ్చే నెల రేషన్‌లో వీరికి కూడా ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 20లోపే పెండింగ్ దరఖాస్తులను పూర్తిచేసే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు. మొదట అదనపు సభ్యుల చేర్పుపైనే ఎక్కువగా దృష్టిపెట్టి ఆ దరఖాస్తులను పరిష్కరిస్తున్నారు. కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను గ్రామాలు, మున్సిపాలిటీల్లో పరిశీలించిన మీదట వాటికి అనుతులను ఇస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిబంధనల మేరకు ఈ కార్డులు మంజూరు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ప్రజాపాలనలో భారీగా దరఖాస్తులు

జిల్లాలో కొత్త రేషన్‌కార్డు, అదనపు సభ్యుల కోసం ప్రజాపాలనలో భారీగా దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ గ్రామాలు, మండల వారీగా స్క్రూటినీ చేసి పరిశీలిస్తున్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో కొత్త రేషన్‌కార్డుల కోసం 8107 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఇప్పటి వరకు 112 దరఖాస్తులను క్లియర్ చేశారు. మరో 800 దరఖాస్తులు డీఎస్‌వో లాగిన్‌లో ఉండగా వాటిని ఈ 20లోపు క్లియర్ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మిగతా దరఖాస్తులను మండల స్థాయిలో ఆర్ఐ, తహసీల్దార్ పరిధిలో ఉండడంతో వాటన్నింటిని కూడా గ్రామాల వారీగా పరిశీలించి అర్హులైన వాటిని క్లియర్ చేసే విధంగా చర్యలను తీసుకుటున్నారు.

### అదనపు సభ్యులను చేర్చేందుకు 93724 దరఖాస్తులు

జిల్లాలో ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనపు సభ్యులను చేర్చుకునేందుకు 93724 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఇప్పటి వరకు 57368 దరఖాస్తులను పరిశీలించి వాటన్నింటిని పాత రేషన్ కార్డులో చేర్చారు. వచ్చేనెల రేషన్‌లో వీరికి కూడా కలిపి సన్నబియ్యాన్ని అందించే విధంగా చర్యలు చేపడుతున్నారు. మిగతా దరఖాస్తులను కూడా పరిశీలించి ఈనెల 20లోపు ఎక్కువ మొత్తంలో పరిశీలించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. పాత కార్డులు ఉండి రేషన్ రావడంతో పాటు అదనంగా సభ్యులు చేర్చడమే కాబట్టి వీటిపైనే ఎక్కువ దృష్టిపెట్టి అధికారులు పనులు చేస్తున్నారు. వీలైనన్ని దరఖాస్తులను క్లియర్ చేయడంతో పాటు వచ్చేనెల రేషన్‌లో బియ్యం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ మొదలు పెట్టినప్పటి నుంచి దరఖాస్తు చేసిన వారి కార్డులు కార్యాలయాల్లో ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుండడంతో వీటిని క్లియర్ చేస్తున్నారు. ఈనెలలోపే దరఖాస్తులన్నీ పరిశీలించి క్లియర్ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో రేషన్‌కార్డులు, అదనపు సభ్యుల కోసం ఇచ్చిన దరఖాస్తులన్నీ పరిశీలించి వాటిని క్లియర్ చేస్తున్నామని జిల్లా పౌరసర ఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి తెలిపారు. అదనపు సభ్యుల కోసం వచ్చిన దరఖాస్తులను మొదట ప్రాధాన్యం ఇచ్చి పూర్తిచేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు వివిధ స్థాయిల్లో పరిశీలనలో ఉన్నాయని వాటిని కూడా త్వరగా క్లియర్ చేస్తామన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

## ఆల్ఫాజోలం రవాణా గుట్టురట్టు

- సాలూర శివారులో రూ.25లక్షల విలువ గల ఆల్ఫాజోలం పట్టివేత
- మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు
- పోలీసు కమిషనర్ సాయి చైతన్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

బోధన్‌రూరల్, మే 16 (ఆంధ్రజ్యోతి): పోలీసులు ఆల్ఫాజోలం ముఠా గుట్టు రట్టు చేశారు. గురువారం అర్ధరాత్రి మహారాష్ట్ర నుంచి స్కోడా కారులో ఆల్ఫాజోలం తెలంగాణలోకి వస్తుందన్న పకడ్బందీ సమాచారం మేరకు పోలీసులు వాహనాన్ని పట్టుకున్నారు. కారులో రెండున్నర కిలోల ఆల్ఫాజోలంతో పాటు ఎనిమిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఆల్ఫాజోలం విలువ ప్రస్తుతం మార్కెట్లో 25లక్షల రూపాయలు ఉంటుందని పోలీసు కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన అమర్ సింగ్ దేశ్‌ముఖ్, బాబు రావు బస్వరాజ్ కాడేరి, షబ్బీర్ అలీ పాషామియా చౌదరి, మల్లెపూల లక్ష్మణ్ గౌడ్, పరమేశ్వర్ విజయ్ బర్దాడే పట్టుకున్నామని పేర్కొన్నారు. విశ్వనాథ్ శివాంకర్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నలుగురు కారులో బోధన్ వస్తుండగా సాలూర శివారులో కాపుకాచి పట్టుకున్నామన్నారు. మహారాష్ట్రలోని ఫత్తార జిల్లాలో సూర్యప్రభ అనే పేరుతో ఫార్మ కెమికల్ కంపెనీ నడుపుతున్నారు. వ్యవసాయ ఎరువులు ఉత్పత్తులు తయారు చేసే వారు సుమారు రెండు సంవత్సరాలుగా మహారాష్ట్రలోని హైమద్ నగర్‌లో బీచ్, సౌందర్య సాధనాలను ఉపయోగించి రాశి ట్రేడర్స్ కెమికల్ ఫ్యాక్టరీ యజమాని విశ్వనాథ్ శివాంకర్ వీరికి పరిచమై చక్కెరను సరఫరా చేసే వాడు. వీరందరు కలిసి ఆల్ఫాజోలంను మత్తుపదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు తయారు చేసి తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో విక్రయించడానికి మాఫియాను ఏర్పాటు చేసుకున్నారన్నారు. గురువారం అర్ధరాత్రి సాలూర సమీపంలోని ఒంటిమిట్ట హనుమాన్ టెంపుల్ చౌరస్తా వద్ద పట్టుకున్నామని వెల్లడించారు. నిందితులను శుక్రవారం సాయంత్రం కోర్టుకు రిమాండ్ చేశామన్నారు.

### మాదక ద్రవ్యాలను రవాణా చేస్తే కఠిన చర్యలు

మాదక ద్రవ్యాల రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ఈ కేసుల్లో దొరికితే జైలుశిక్షతో పాటు మరణ శిక్ష విధింపునకు కూడా అర్హులవుతారని వీటిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆల్ఫాజోలం పట్టుకున్న సీఐ విజయ్ బాబు, ఎస్సై మచ్చేందర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై మచ్చేందర్ రెడ్డిలతో పాటు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన సీపీ



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ

నిజామాబాద్ అర్బన్, మే 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆరోటౌన్ పోలీసుస్టేషన్‌లో సీసీ కెమెరాలను పోలీసు కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నగరంలో అత్యంత సమస్యాత్మకమైన 6వ టౌన్ పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నియంత్రించేందకు అవకాశం కలిగిందని సీపీ అన్నారు. పోలీసు స్టేషన్‌ను పరిశీలించి స్థానిక పెద్దలతో సమస్యలపై చర్చించారు. అదేవిధంగా ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా నేరాల గురించి ప్రజలు నేరుగా ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజా వెంకటరెడ్డి, సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ఎస్సై వెంకట్రావు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోంది

- పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి
- జిల్లా కేంద్రంలో త్వరలో అందుబాటులోకి మూడు క్రీడా మైదానాలు
- పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



మాట్లాడుతున్న మహేష్ కుమార్ గౌడ్

సుభాష్‌నగర్, మే 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను పోత్సహిస్తుందని, క్రీడల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా కళాశాల మైదానంలో రెండో రోజు కొనసాగుతున్న మహిళా ఫుట్‌బాల్ లీగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇండోర్ స్టేడియంతోపాటు ఔట్‌డోర్ స్టేడియానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నగరంలో మూడు స్టేడియాలు క్రీడాకారులకు అందుబాటులో ఉంచేందుకు కృషిచేస్తున్నామన్నారు. మహిళలు మగవాళ్లతో పోటీపడుతూ క్రీడలు ఆడాలన్నారు. పాత కలెక్టరేట్ మైదానం క్రీడా మైదానంగానే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రాజారాం స్టేడియాన్ని మరింత ఆధునికీకరణగా తీర్చి క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆస్ట్రేలియాతో ఒప్పందం చేసుకుందన్నారు. అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలన బృందం వెళ్లి చూసిందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిఖత్ జరీనా, మహమ్మద్ సిరాజ్‌లకు డీఎస్పీ పోస్టు ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. ఫుట్‌బాల్ క్రీడతో కూడా తనకు అనుబంధం ఉందని, గతంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించానన్నారు. ఇంత పెద్ద టోర్నమెంట్ నిర్వహిస్తున్న డాక్టర్ కవిత రెడ్డి, రాజేందర్‌రెడ్డి, కేర్ ఫుట్‌బాల్ అకాడమీ చైర్మన్ నరాల సుధాకర్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కోచ్ నాగరాజ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నూడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, శేఖర్ గౌడ్, మహిళ ఫుట్‌బాల్ లీగ్ చైర్మన్ కవితరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎర్రం సుధీర్, తదితరులు పాల్గొన్నారు.




మహిళా క్రీడాకారులతో మహేష్ కుమార్ గౌడ్ తదితరులు

# ఖాకీలపై అవినీతి మరక!




- ఉమ్మడి జిల్లాలో దారితప్పుతున్న కొందరు పోలీసులు
- మామూళ్లకు ఆశపడుతూ ఇసుక, మొరం అక్రమ రవాణాకు సహకారం
- స్థానిక నేతల అండతో సివిల్ సెటిల్‌మెంట్లు
- పోలీసు ఉన్నతాధికారులు వేటువేస్తున్నా కానరాని మార్పు
- మరోవైపు పోలీసుశాఖపై నిఘా పెట్టిన ఏసీబీ

కామారెడ్డి, మే 16 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతలను కాపాడుతూ సమాజ రక్షణకోసం నిరంతరం పని చేయాల్సిన ఖాకీలకు అవినీతి మరక అంటుతోంది. కొంతమంది పోలీసుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఉమ్మడి జిల్లాలో పోలీసుశాఖలో కొన్నిరోజులుగా వెలుగుచూస్తున్న ఘటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పక్కదారి పడుతున్న ఖాకీలపై పోలీసు ఉన్నతాధికారులు ఓ వైపు వేటు వేస్తున్నప్పటికీ కిందిస్థాయిలో మార్పుకనిపించడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా పోలీసు స్టేషన్‌లను స్థానిక నేతల అండతో సివిల్ సెటిల్‌మెంట్ల అడ్డగా మార్చుకుని దర్జాగా డబ్బులు వసూళ్ల చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా ఏసీబీ సోదాల్లోనూ కొందరు పోలీసులు ఈ అక్రమ ఇసుక రవాణాలో మామూళ్ల వసూళ్ల చేయడమే ఇందుకు నిదర్శనం.

### ఇసుక, మొరం రవాణాలో మామూళ్లు

ఇసుక, మొరం అక్రమ రవాణాను అరికట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడమే కాకుండా పోలీసులు అక్రమదందాను నిలువరించాలని గతంలోనే సూచించారు. అయితే అక్రమ రవాణాలో కొందరు పోలీసులు మామూళ్లు తీసుకుంటూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా బిచ్కుంద పోలీసుస్టేషన్ పరిధిలో ఇసుక ట్రాక్టర్ల వ్యవహారంలో స్థానికంగా ఉండే కొందరు పోలీసులు మామూళ్లు వసూలు చేశారనే ఏకంగా ఏసీబీ విచారణలోనే తేలింది. మంజీర నుంచి అక్రమంగా ఇసుక రవాణా గత కొన్నినెలలుగా కొనసాగుతోంది. రాత్రి, పగలు తేడాలేకుండా ఇసుక మాఫియా అక్రమంగా రవాణా చేస్తోంది. దీనిని అడ్డుకోవాల్సిన స్థానిక పోలీసులు ఇసుక మామూళ్లు తీసుకుంటున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలోనూ ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో మద్నూర్, బిచ్కుంద పోలీసు స్టేషన్‌ల పరిధిలో పలువురు కానిస్టేబుళ్లను పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన ఘటనలు ఉన్నాయి.

### ఫైనాన్స్, లక్కీడ్రాల పేరిట భారీగా ముడుపులు

ఉమ్మడి జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ప్రైవేట్ ఫైనాన్స్ లక్కీడ్రాలు, స్కీంల నిర్వహణ కొనసాగిస్తున్నారు. వీరంతా అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి లక్షలు, కోట్లలో వసూలు చేసి బోర్డు తిప్పేస్తున్నారు. ఈ అక్రమంగా నిర్వహించే లక్కీడ్రా, స్కీంల నిర్వహణ దందా కొందరు పోలీసులకు పెట్టుబడిగా మారింది. కామారెడ్డి జిల్లాలో తరచూ, స్కీంలు, లక్కీడ్రాలతో ప్రజలు మోసపోతున్నప్పటికీ పోలీస్‌శాఖ మాత్రం ఎలాంటి చర్య తీసుకోవడం లేదు.

### స్థానిక నేతలతో సివిల్ సెటిల్‌మెంట్లు

జిల్లాలోని పలు పోలీసుస్టేషన్‌లలో కొందరు పోలీసు అధికారులు సెటిల్‌మెంట్లకు అడ్డగా మార్చుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక నేతల అండతో భూ వివాదాలు తలెత్తుతున్న సందర్భంగా సెటిల్‌మెంట్ చేసి ఇరువర్గాల నుంచి దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కామారెడ్డి డివిజన్ పరిధిలోని ఓ సీఐ, ఎస్ఐలు కలిసి స్థానిక నేతలతో భూ వివాదాల్లో తలదూర్చుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యా దు వెళ్లింది. స్థానిక నేతల అండతో సదరు పోలీసు అధికారులు భూదందాలు భారీగానే జరుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సివిల్ తగాదాలలో వేలు పెట్ట వద్దంటూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశిస్తున్న ప్పటికీ కిందిస్థాయిలో కొంతమంది భేఖాతారు చేస్తున్నారు.

### వేటువేస్తున్నా.. కానరాని మార్పు

ఉమ్మడి జిల్లాలోని పోలీసుశాఖలో విధుల్లో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికి కొందరు పోలీసుల్లో మార్పుమాత్రం కానరావడం లేదు. ఇటీవల ఇరు జిల్లాలో పలువురు పోలీసు అధికారులపై, సిబ్బందిపై సస్పెన్షన్ వేటుపడింది. రామారెడ్డి పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ హత్యకేసులో లోతైన దర్యాప్తు చేయడంలో ఎస్సై నిర్లక్ష్యం వహించాడు. అనేక అనుమానాలు ఉన్నప్పటికీ ఆధారాలు సేకరించకుండా నిందితులను గాలికి వదిలేయడంతో బాధిత కుటుంబీకులకు ఎస్పీని ఆశ్రయించారు. భార్యనే భర్తను చంపి నాటకం ఆడినట్లుగా తెలడంతో ఎస్సైని సస్పెండ్ చేశారు. అంత కముందు తాడ్వాయి ఎస్సై విధుల్లో నిర్లక్ష్యం వహిం చడం ఎస్పీ ఆకస్మిక తనిఖీలకు వెళ్లినప్పుడు పోలీసు స్టేషన్‌లో ఎస్సై లేకపోవడం, ఉన్నతాధికారులకు చెప్ప కుండా వెళ్లిపోవడంపై సీరియస్‌గా తీసుకున్న ఎస్పీ డీఐజీ దృష్టికి తీసుకెళ్లారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సైని సస్పెండ్ చేశారు. అదేవిధంగా ఇద్దరు కానిస్టేబుళ్లు సైతం విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి నందుకు సస్పెండ్ చేస్తు ఐజీ ఉత్తర్వులు జారీచేశారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 15 రోజుల క్రితం నగరంలోని ఆరో పోలీసుస్టేషన్‌లో ఓ హెడ్‌కానిస్టేబుల్ విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో సీపీ చర్యలు తీసుకున్నారు. భీంగల్ పోలీసుస్టేషన్ పరిధిలో సివిల్ పంచాయతీలు చేస్తున్నాడని వచ్చిన ఫిర్యాదులకు ఓ సీఐ, ఎస్సైపై వేటు వేశారు. నగరంలోని ట్రాఫిక్ ఏసీపీ అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయ్యారు. అంతకుముందు మరో ఏసీపీపై వేటుపడింది. పోలీసుశాఖపై ఏసీబీ సైతం నిఘా పెడుతోంది. నాలుగు నెలల్లో లింగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో ఇద్దరు ఎస్సైలు, ఓ హెడ్‌కానిస్టేబుళ్లు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. వర్ని ఎస్సై లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. ఇలా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నా.. ఏసీబీ నిఘా పెడుతున్నా కొందరు పోలీసుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు.

## సాగునీరు అందించేందుకు తూముల మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మోర్తాడ్, మే16, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలెం, తొర్తి గ్రామాల చెరువులకు సాగునీరు అందించేందుకు శుక్రవారం సంబంధిత శాఖ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. శ్రీరాంసాగర్ జలాశాయం నుంచి వచ్చే ఇందిరమ్మ వరద కాలువ ద్వారా పాలెం గ్రామానికి చెందిన బురుగుచెరువు అభికుంట ఊరచెరువు, తొర్తి గ్రామానికి చెందిన నల్లచెరువుతో పాటు నాలుగు గొలుసుకట్టు చెరువులకు 18.70 కిలోమీటర్ల సాగు నీరు అందించేందుకు తూములను మరమ్మ తులు చేపట్టారు. తూముల్లో చేరిన ప్లాస్టిక్ కవర్‌లు, చెత్తచెదారాన్ని ఇరిగేషన్ శాఖ సిబ్బంది శుభ్రం చేశారు. తూముల ద్వారా 321 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని శ్రీరాంసాగర్ వరద కాలువ డీఈ గణేష్ తెలిపారు.

## పీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఆర్మూర్‌రూరల్ , మే16, (ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. పెర్కిట్‌లోని వెంకటేశ్వర గార్డెన్‌లో జరిగిన ఒక వివాహానికి మహేష్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఖాందే శ్రీనివాస్, విట్టం జీవన్, మాజీ ఎంపీపీ పోతు నర్సయ్య, అయ్యప్ప శ్రీనివాస్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ బుక్‌ఆఫ్ రికార్డులో అంకాపూర్ వాసికి చోటు

ఆర్మూర్ రూరల్ , మే16, (ఆంధ్రజ్యోతి): అంకాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముల వినోద్‌రెడ్డి అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. వండర్, జీనియస్ బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. శుక్రవారం వండర్, జీనియస్ సంస్థ ప్రతినిధులు వినోద్‌రెడ్డికి అవార్డును అందజేశారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వినోద్‌రెడ్డికి చిన్ననాటి నుంచి క్రీడలంటే ఎంతో మక్కువ. అప్పటి నుంచి స్పోర్ట్స్‌కు సంబంధించిన వార్తల పేపర్ క్లిపింగ్‌లను సేకరిస్తు వచ్చాడు. 1986 నుంచి 2014 వరకు 1400 పేపర్‌లను సేకరించడంతో వినోద్‌రెడ్డిని గుర్తించిన వండర్, జీనియస్ బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో ఆయనకు చోటు కల్పించారు. సరదాగా సేకరించిన పేపర్ కలెక్షన్‌తో గుర్తింపు రావడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో వండర్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ నరేందర్‌గౌడ్, గురడిరెడ్డి సంఘం అధ్యక్షుడు ఆనంత్, ఉపాధ్యక్షుడు నారాయణ, నవీన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'ఆపరేషన్ సిందూర్ విజయవంతం'

ఆర్మూర్ టౌన్ , మే16, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బార్ అసోసియేషన్ భవన్‌లో న్యాయవాదులు బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం జాతీయ పతకాలను ప్రదర్శిస్తు ఆపరేషన్ సిందూర్‌కు విజయ నీరాజనాలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్, గట్టడి ఆనంద్, మద్దుల గంగారాం, లోక భూపతిరెడ్డి, బేతు జగదీష్, ఐనారి రమేష్, వెంకట్‌రావ్ షిండే, జీజీరాం, శ్రీకార్ తదితరులు పాల్గొన్నారు.

## 'శానిటేషన్ పనులు సక్రమంగా చేపట్టాలి'

ఎడపల్లి,మే 16 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో శానిటేషన్ పనులను సక్రమంగా చేపట్టాలని బోధన్ డీఎల్‌పీఓ నాగరాజు అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీ ఫారం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఉన్న డ్రైనేజీలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 16 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో 8 మంది నిర్మాణానికి ముగ్గులు కూడా వేశామన్నారు. అదేవిధంగా గ్రామంలో రోజు విడిచి రోజు శానిటేషన్ పనులు చేపట్టాలని, హరితహారంలో నాటిన మొక్కలు వేసవి కాలం ఎండి పోకుండా ఉండడానికి ప్రతిరోజు నీటిని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజు, పంచా యతీ సిబ్బంది ఉన్నారు.

## బోధన్‌లో బార్‌ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

బోధన్‌రూరల్,మే16(ఆంధ్రజ్యోతి): బోధన్ మున్సిపాలిటీలో బార్‌ల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బోధన్ ప్రొబిషనరీ ఎక్సైజ్ శాఖ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోధన్ మున్సిపల్ పరిధిలో గతంలో నోటిఫై చేసిన 2బీ(1)బార్‌కు కొత్త దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేది నుండి జూన్ 6వ తేది సాయంత్రం 5గంటలలోగా జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసేవారు ఫారం ఏలో దరఖాస్తు పత్రం, కలర్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, పాన్‌కార్డు జిరాక్స్, లక్ష రూపాయల డీడీ లేదా చలానా చెల్లించాలన్నారు. చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వబడవన్నారు. జూన్ 13వ తేదీ ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా పద్ధతిన ఎంపిక చేస్తారని వెల్లడించారు.

## 'కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుంది'

బోధన్‌రూరల్, మే 16 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని సాలూర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మందర్నా రవి అన్నారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు వేసి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సాలూర తహసీల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, మాజీ జడ్పీటీసీ అల్లె లావణ్య రమేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేజీ గంగారాం, డిస్కో సాయిలు, సురేష్, సొక్కం రవి, పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈ, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

బోధన్‌రూరల్,మే16(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ హైమద్ అన్నారు. శుక్రవారం అసిస్టెంట్ లైన్‌మెన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన మహేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ నగేష్ కుమార్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ శివాజీ గణేష్, టౌన్ ఏఈ నాయిని కృష్ణ, టౌన్-2 ఏఈ కళ్యాణ్‌లు, ఏఈలు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో జేఎల్ఎం మృతికి సంతాపం

ఎడపల్లి, మే 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మద్నూర్ మహేందర్ బోధన్‌రూరల్ పరిధిలోని బెల్లాల్ సబ్‌స్టేషన్‌లో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ మృతిచెందాడు. గురువారం ఉదయం రాజీవ్‌నగర్ తండాలో విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మరణించడంతో శుక్రవారం ఎడపల్లి సబ్‌డివిజన్ కార్యాలయంలో ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్, ఏఈ కిషోర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ జావీద్, సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ శంకర్ నాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్ పాషా, లైన్‌మెన్‌లు, ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

# జిల్లాకు వెయ్యి క్వింటాళ్ల జీలుగ విత్తనాలు

● రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



పచ్చల నడ్కుడ సొసైటీ వద్ద విత్తనాలను అందజేస్తున్న దృశ్యం

వేల్పూర్, మే16, (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాకు వెయ్యి క్వింటాళ్ల జీలుగ విత్తనాలను కేటాయించామని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ మండలం మోతె, పచ్చల నడ్కుడ సొసైటీలలో శుక్రవారం సబ్సిడీ పై జీలుగ విత్తనాలను రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు 97200 క్వింటాళ్ల జిలుగ విత్తనాలను కేటాయించగా అందులో నిజామాబాద్ జిల్లాకు వెయ్యి క్వింటాళ్లు కేటాయించామన్నారు. ఇప్పటి వరకు 7500 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను ఆయా మండలాలకు సరఫరా చేశామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్వేష్‌రెడ్డి కోరారు. పచ్చిరొట్టే విత్తనాలను వాడి యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. విత్తనాభివృద్ధి సంస్థకు చెందిన నాణ్యమైన వరివిత్తనాలను వాడి అధిక దిగుబడులు సాధించాలని రైతులను కోరారు. పుట్టగొడుగుల్లా పెరుగుతున్న ప్రైయివేట్ సంస్థల విత్తనాలను వాడకుండా ప్రభుత్వ రంగ సంస్థ అయిన విత్తనాభివృద్ధి సంస్థకు చెందిన విత్తనాలను వాడాలని కోరారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, మోతె, పచ్చల నడ్కుడ సొసైటీల చైర్మన్‌లు రాజేశ్వర్, లింబారెడ్డి, ఏడీఏలు సాయిక్రిష్ణ, విజయలక్ష్మీ, వేల్పూర్ ఏవోలు శృతి, హరిక్రిష్ణ, నిజామాబాద్ రీజనల్ మేనేజర్ రఘు, ఫీల్డ్ సూపర్ వైజర్ భిక్షపతి, కాంగ్రెస్ నాయకులు భగవన్‌దాస్, నర్సారెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

**బాల్కొండ** : బాల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి లావణ్య జీలుగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం జీలుగ విత్తనాలను సబ్సిడీపై అందజేస్తుందని 30 కేజీల బస్తా రూ.2137 కు అందజేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

**భీమ్‌గల్** : వ్యవసాయ రంగానికి అవసరమయ్యే ఎరువులు కొరత లేకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం భీమ్‌గల్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ వివ రాలను సీఈవో రవి కుమార్‌ను అడిగి తెలు సుకున్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు అవసర మయ్యే ఎరువులను అం దుబాటులో ఉంచాల న్నారు. సొసైటీల ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్ కుమా ర్, ఏఈవో దివ్య, సీఈవో రవికుమార్, నర్సయ్య పాల్గొన్నారు

**జీలుగతో భూసారం అభివృద్ధి : ఏవో**

**కమ్మర్‌పల్లి** : జీలుగ విత్తనాలను ప్రతీ రైతు వినియగించుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, సహకారం సంఘం చైర్మన్ రేగుంట దేవేందర్ అన్నారు. శుక్రవారం కమ్మర్‌పల్లి సొసైటీ పరిధి గ్రామాలైన కమ్మర్‌పల్లి, ఉప్లూర్ గ్రామాలలో జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బుచ్చన్న, తహసీల్దార్ పాల్గొన్నారు.

**కోటగిరి** : పోతంగల్ విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను వ్యవసాయాధికారిణి నిశిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 50శాతం రాయితీపై జీలుగ విత్తనాలను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు దిలీప్ కుమార్, రిటైర్డ్ ఈవో గంగాధర్, లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**'పెరిగిన జీలుగ ధరతో రైతులకు భారం'**

**ముప్కాల్** : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జీలుగ ధరలు పెంచడంతో రైతులపై అదనపు భారం పడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. గతంలో 30 కేజీల జీలుగ విత్తనాల బస్తాల ధర రూ. 1100 ఉండగా ప్రస్తుతం రూ. 2137 లకు విక్రయించడంతో రైతులపై భారం పడుతుందన్నారు. పెంచిన ధరలు తగ్గించాలన్నారు.

## పంట మార్పిడి అవలంబిస్తే అధిక దిగుబడులు

● శాస్త్రవేత్త రాకేష్



యాద్గార్‌పూర్‌లో మాట్లాడుతున్న దృశ్యం

కోటగిరి, మే 16 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వాతావరణ మార్పులు విభిన్నంగా ఉన్నాయని, పంట మార్పిడి సరైన ప్రణాళికతో చేస్తే ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాకేష్ పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామంలో శుక్రవారం రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్‌లో రక్షణ గోడలాంటిదని పేర్కొన్నారు. వర్షపు నీటిని కుంట్లో నిల్వ చేయడం ద్వారా పొలానికి అవసరమైన సమయంలో అందించవచ్చని వివరించారు. రైతులకు నేల ద్వారా సంక్రమించే తెగుళ్ల నివారణకు వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలని సూచించారు.

## పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

● డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్




యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్ , మే16, (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు తాము నివాసం ఉంటున్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్ అన్నారు. శుక్రవారం యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్ మాట్లాడుతూ జాతీయ కీటక జనితా వ్యాధులైన దోమల ద్వారా సంభవించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, బోధకాలు వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతీ మంగళవారం, శుక్రవారాల్లో ఆశకార్యకర్తలు ఇంటింటికి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఫిర్దోస్ ఫాతీమ, సబ్‌యూనిట్ ఆఫీసర్ సాయి, సూపర్‌వైజర్‌శాంత, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఏఎన్‌ఎంలు రాజవ్వ, కమల, శ్యామల, స్వాతి, విజయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులను పారదర్శకంగా చేపట్టాలి

● బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్,మే16(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌తో పాటు పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపనులను పారదర్శకంగా చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులందరిని ఎంపిక చేయాలని, లబ్ధిదారులు ఇళ్ల పనులు ప్రారంభించేలా చూడాలని బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మంగళవారం డివిజన్‌స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ డివిజన్‌లోని అన్ని గ్రామాలతో పాటు పట్టణంలోని 38 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులందరికీ విడతల వారిగా బిల్లులు అందుతాయని భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, డీఈ యోగేష్, ఏఈ శ్రీనివాస్‌తో పాటు హౌసింగ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● **పనులు ప్రారంభించాలి : డీపీవో**

**భీమ్‌గల్ రూరల్** : నిరుపేదలకు ఇండ్లు కట్టించాలనే ఉద్ధేశంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పక్కదారి పట్టకుండా అర్హులైన పేదలకు ఈ పథకం అందేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అధికారుల కు సూచించారు. ఆయన శుక్రవారం మండలంలోని బెజ్జోరా, బాబాపూర్, పురానిపేట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మార్కౌట్ ఇచ్చి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో జావిద్ అలీ, పంచాయతీ సెక్రటరీలు జితేందర్, స్వప్న, ప్రశాంత్‌సభ్యులున్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ**

**బాల్కొండ** : మండలంలోని చిట్టాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో విజ య్‌భాస్కర్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశా రు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేకాధికారి రమణ పాల్గొన్నారు.

**నిర్మాణ పనులకు మార్కింగ్**

**డొంకేశ్వర్** : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పను లను వేగవంతం చేయాలని డీఎల్‌పీవో శివ కృష్ణ సూచించారు. డొంకేశ్వర్ మండలం ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మార్కింగ్ చేశా రు. కార్యక్రమంలో మారం పల్లి లిఫ్టు చైర్మన్ భోజారెడ్డి, దేగాం గంగారెడ్డి, కార్యదర్శి వనజ, ఇందిరమ్మ కమిటి సభ్యులు గడ్డం లహరి, పల్లికొండ రఘు, సంజీవ్, పాల్గొన్నారు.

**ఆలూర్** : అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి అన్నారు. శుక్రవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. 86 మంజూరయ్యాయని అవసరమైతే మరిన్ని మంజూరు చేయిస్తామన్నారు.

# ప్రియుడితో కలిసి భర్త హత్య



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రవీందర్ నాయక్

ఎల్లారెడ్డి, మే 16 (ఆంధ్రజ్యోతి): ఎలారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లింగారెడ్డిపేట్‌కు చెందిన షేక్ అహ్మద్ సాబ్ మిస్సింగ్ కేసు మర్డర్‌గా పోలీసులు తేల్చారు. ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం జనవరి 24న షేక్ అహ్మద్ సాబ్(47) కనిపించడం లేదని అతని భార్యనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. నెలలు గడుస్తున్నా సమాచారం లేకపోవడంతో భార్యను విచారించడంతో మర్డర్ అయినట్లు గుర్తించినట్లు ఎలారెడ్డి సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ తన భర్త కనిపించడం లేదని పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిందన్నారు. పోలీసులు సాంకేతిక పరంగా సెల్‌ఫోన్ డాటాతో పాటు లోకేషన్ ఆధారంగా పావులవ్వను అదుపులోకి తీసుకొని విచారించడంతో అహ్మద్ సాబ్‌ను తన ప్రియుడైన కురుమ సాయిలుతో కలిసి ఎల్లారెడ్డి అటవీ గుట్టలో చంపినట్లు తేలిందన్నారు. పూజ చేసేది ఉందని తీసుకెళ్లి మద్యం సేవించి అనంతరం గొంతు నలిమి హత్యచేశారన్నారు. తరువాత పెట్రోల్ పోసి కాల్చివేశారన్నారు. పావులవ్వకు కుర్మా సాయిలుకు మధ్య ఉన్న వివాహేతర సంబంధానికి అహ్మద్ సాబ్ అడ్డు ఉన్నాడని అతన్ని హత్య చేసినట్లు సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్‌కు పోలీసు సిబ్బంది అనిల్, సిద్దు ప్రసాద్, ఇద్రిస్‌లను కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారని సీఐ తెలిపారు.

## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్



భూమిపూజ చేస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

రాజంపేట, మే 16 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేం ద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంతో పాటు ముగ్గును జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇచ్చిన మాట నిలుపుకోవడంతోపా టు పేదల కలలు నిజం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ప్రతీ గ్రామంలో ఇల్లు లేని ప్రతీ పేదవారికి ముందుగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవు తాయని, ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, ఎంపీడీఓ రఘురాం, పట్టణ అధ్యక్షుడు బేస్త చంద్రం, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ**

**భిక్కనూరు:** మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మఇళ్ల నిర్మాణానికి శుక్రవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు భీంరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రజల గుండె ల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. లబ్ధి దారులు అధి కారులు చూపిన విధంగా నిర్మాణాలను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. అర్హులైనా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సిద్దరాములు, యువజన విభాగం మండల అధ్యక్షుడు శ్రీరాం వెంకటేష్, ఎస్ఆర్ఐ సెల్ కన్వీనర్ చిట్టెడి సుధాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుద ర్శన్, మాజీ సర్పంచ్ నర్సింలుయాదవ్, ఏఎంసీ డైరెక్టర్ మమత, గ్రామశాఖ అధ్యక్షుడు సార్గు నరేష్, గాడి రవీందర్, బాలయ్య, స్వామి, ప్రకాష్‌గౌడ్, జీపీ కార్యదర్శి బాబు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



వినయ్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

డొంకేశ్వర్, మే16, (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్ గ్రామంలో నూతనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు కన్నుల పండుగగా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య వివిధ పూజాకార్యక్రమాలు చేపట్టారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సన్మానించింది. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సుభాష్, భీమ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మడల అధ్యక్షుడు భూమేష్‌రెడిడ, యూత్ కాంగ్రెస్ జనరల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ.. మనందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న మెడికల్ ఆఫీసర్ కావ్య

నవీపేట, మే 16 (ఆంధ్రజ్యోతి): దోమల నియంత్రణ-మనందరి బాధ్యత అని నవీపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య అన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు సామ్రాట్ యాదవ్, ప్రవళిక, సూపర్‌వైజర్లు కిషన్, రత్న కుమారి, గోదావరి పాల్గొన్నారు.

**రెంజల్:** జాతీయ డెంగ్యూనివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రెంజల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధానవీధుల గుండా కీటక జనిత వ్యాధుల పట్ల నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు చింతాల శ్రావణ్, కరిపె రవీందర్, ఆరోగ్య కార్యకర్తలు శివప్ప, రామకృష్ణ, శ్యామల, విజయ, పవన్, స్వరూప, మొహిజ్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మహిళల రక్షణపై అవగాహన

కోటగిరి,మే16(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు సైబర్ నేరాలు, మహిళల రక్షణ, రోడ్డు భద్రత నియామలపై ఎస్ఐ సాయన్న అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసపూరిత మెసెజ్‌ను నమ్మవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థినులు అన్ని జాగ్రత్తలు పాటించి శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లైడ్స్ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, కార్యదర్శి శేఖర్, లైడ్స్ సభ్యులు మహిపాల్, గంగాధర్, వెంకటేశం, అశోక్ పాల్గొన్నారు.

## బాల్కొండ మండలంలో కొనసాగుతున్న బడిబాట

బాల్కొండ, మే16, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్నబోజనం అందజేస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అందజేత

భీమ్‌గల్, మే16, (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను బాధితులకు ఎస్సై మహేష్ శుక్రవారం అందజేశారు. పోలీస్‌శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐదుగురు బాధిత ఫోన్‌లను రికవరీ చేసి వారికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## రామాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నందిపేట, మే 16 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రాంనగర్‌లో నిర్మించిన రామాలయానికి శుక్రవారం నందిపేట మాజీసర్పంచ్ మచ్చర్ల మల్లుబాయి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మచ్చర్ల నడ్పి సాయన్న దంపతులు రూ.లక్షా 1వేలు 116 విరాళం అందజేశారు. నగదును ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పొద్దుటూరి వినయ్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మంద నడ్పి సాయన్న, ఏలిగేటి రాజు, బుక నారాయణ, డీలర్ సీతారాం, గంగాధర్ ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

ఆలూర్, మే16, (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండల కేంద్రంలో ఆలూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1993-1994 పదోతరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 31 ఏళ్ల తర్వాత తోటి మిత్రులను కలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను ఉల్లాసంగ గడిపారు. తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి పట్టివేత



నిందితులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు

నవీపేట/సుభాష్‌నగర్‌మే16(ఆంధ్రజ్యోతి): డీపీఈవో నిజామాబాద్ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నవీపేటలో ఇద్దరు వ్యక్తుల నుంచి 400గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ విలాస్‌కుమార్ తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మేరకు నవీపేట రైల్వేస్టేషన్, శివాజీ చౌక్ ప్రాంతంలో ఎండు గంజాయి విక్రయిస్తున్న నవీపేటకు చెందిన పురుషోత్తం, ఖురేషి చోటుమియా అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఒక్కొక్కరి వద్ద నుంచి 200గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరి వద్ద నుంచి 400 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని ఆయన పేర్కొన్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితులను అరెస్టు చేసి నిజామాబాద్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించామని ఆయన వివరించారు. దాడులలో ఎస్ఐ సింధు, సిబ్బంది చంద్రమోహన్, నీలిరాజు, కిరణ్‌కుమార్, నర్సయ్య చారి, సాగర్ రావు, సలీం, భూమేశ్వర్, గోపి, కార్తీక్ తదితరులున్నారు.

## నవీపేటలో ప్యాసింజర్ ఆటో చోరీ

నవీపేట,మే16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం ప్యాసింజర్ ఆటోచోరీకి గురైందని ఎస్ఐ వినయ్ తెలిపారు. వీక్లి మార్కెట్‌కు చెందిన బావురి మంజుసింగ్ తన ఆటో రిక్షాను స్థానిక పోస్టాఫీస్ పక్కన నిలిపి ఉంచి ఇంట్లోకి వెళ్లాడని ఆయన పేర్కొన్నారు. ఒక గంట తర్వాత బయటకు వచ్చి చూడగా ఆటో రిక్షా కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.





రోడ్లపై ఆరబోసిన ధాన్యం దృశ్యాలు

## రోడ్లపై ఆరబోసిన ధాన్యంతో
# వాహనదారులకు ఇబ్బందులు!

● అవగాహన కల్పించని అధికారులు

ఎల్లారెడ్డి రూరల్, మే 16 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఆరబెట్టడానికి సమీపంలోని రోడ్లను కల్లాలుగా వాడుకుంటున్నారు. ఎల్లారెడ్డి మండల పరిధి లోని అన్నాసాగర్, అజామాబాద్ గ్రామాల రైతులు ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రధాన రహదారిని ధాన్యం ఆరబోయడానికి వినియోగిం చుకుంటున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో పూర్తిగా ఎండిన వరి ధాన్యం తడవడంతో మరోసారి మళ్లీ ధాన్యాన్ని ఆరాబెట్టుకుంటున్నారు. రైతులు అమ్మకానికి సిద్దంగా ఉన్న మ్యాచర్ (తేమ శాతం) కలిగిన వరిధాన్యం అకాల వర్షంతో తడిసిందన్న ఆవేదన తప్ప రోడ్లపై ధాన్యం ఆరాబోయడంతో ప్రమాదాలకు కారణమవుతున్నామని ఆలోచన చేయడం లేదు. ఉదయం రోడ్డుపై ధాన్యం ఆరాబోసి సాయంత్రం అక్కడే కుప్పలుగా పేర్చి రాత్రి సమయంలో ధాన్యం కుప్పలపై నల్లటి టార్పలిన్ కవర్ కప్పి ఉంచడంతో వాహన దారులకు అది తారు రోడ్డా.. కుప్పపై కప్పిన టార్పాలినో కనిపించక వాహన దారు లకు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నిసార్లు ప్రాణనష్టం జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మరికొన్నిసార్లు తీవ్ర గాయాలపాలైన వారు ఉన్నారు. కొందరు సంచులలో నింపిన ధాన్యాన్ని సైతం తూకం అయ్యేవరకు రోడ్లపైనే



ఉంచుతు న్నారు. రోడ్డుపై పోసిన ధాన్యంతో ప్రమాదాలు పొంచి ఉంటాయని గుర్తించ డం లేదు. ఓ పక్క రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా మరోపక్క రోడ్లపై ధాన్యం ఆరాబోస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. రెండు వరుసల రోడ్డుపై సగభాగం వరకు ధాన్యంపోయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఉత్పత్తులను కళ్లలోనే ఆరాబెట్టుకునే విధంగా అవగాహన కల్పించాలని, రోడ్లపై రైతులు వరి,జొన్న, మొక్కజొన్న తదితర ఉత్పత్తులను ఆరబోయ కుండా నూర్పుడిలు చేపట్టకుండా పోలీసులు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రోడ్లపై ప్రయాణించే వాహనదారులు కోరుతున్నారు.

### రోడ్లపై ధాన్యం ఆరబోయడం సరికాదు

● మహేష్, ఎస్సై, ఎల్లారెడ్డి



రోడ్లపైన ధాన్యం ఆరబోయడం సరి కాదు. ఇటీవల రైతులకు అవగాహన కల్పించాం. ధాన్యం కుప్పలపై నల్లటి టార్పలిన్‌లు కప్పి బండ రాళ్లు పెట్టడంతో అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులకు సూచించాం. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను కళ్లలోనే ఆరబోయడం ఉత్తమమైన పని. ఎవరైన రోడ్లపై విచ్చలవిడిగా ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించాం.



పిట్లంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్న వ్యవసాయాధికారులు

# రైతన్నకు విశిష్ట గుర్తింపు కార్డు

● జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ప్రక్రియ ● కేంద్ర ప్రభుత్వ పథకాలకు రిజిస్ట్రేషన్

పెద్ద కొడప్‌గల్, మే 16 (ఆంధ్రజ్యోతి): గతంలో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఆధార్ కార్డును అందించి ప్రతీ సేవలకు ఆధార్ కార్డును తప్పనిసరి చేసింది. దీంతో దేశ ప్రజలు ప్రతీ చిన్న విషయానికి ఆధార్ కార్డుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ విధంగానే కేంద్ర ప్రభుత్వం దేశంలో గల రైతు భూములకు విశిష్ట సంఖ్యను కేటాయించాలని నిర్ణయించింది. దీని ద్వారానే కేంద్రం నుంచి రైతుల కోసం అమలు చేసే పథకాలు వర్తిం చేలా చూడనుంది. దీంతో జిల్లాలోని ఆయా మండలాలలో వ్యవసాయాధికారులు పార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతున్నారు. ఆధార్‌కు 12 అంకెల నెంబర్లు ఉన్నట్లుగానే రైతు విశిష్ట గుర్తింపు కార్డుకు 11 నెంబర్లను కేటాయించనున్నారు. రైతులు తప్పనిసరిగా ఈ ప్రక్రియ చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తుండటంతో రైతులు అధికారుల ముందు బారులు తీరుతున్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ప్రక్రియ తప్పనిసరి..

వ్యవసాయ రంగాన్ని డిజిటల్ చేసే కార్యక్రమంలో భాగంగా పార్మర్ రిజిస్ట్రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ఫసల్‌బీమా యోజన తదితర పథకాలు వర్తించాలంటే పార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఒకవేళ ఈ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందవని ప్రచారం సాగుతుంది. కొత్తగా కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రైతుల ఖాతాలలో జమ కావాలన్నా ఈ ప్రక్రియ తప్పనిసరి. అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా, రైతు భరోసా పథకాలకు పార్మర్ రిజిస్ట్రేషన్ అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

### ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తో ప్రయోజనాలు ఏంటి !?

కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఈ విధానం వలన రైతుల భూము వివరాలతో పాటు, నేల స్వభావం, సాగు చేసిన పంటల వివరాలు, సర్వే నెంబర్లు తదితర వివరాలను ఆన్‌లైన్‌తో నమోదు చేస్తారు. ఈ విధానాన్ని ఆధార్ కార్డుకు అనుసంధానం చేయడం వలన ఒక క్లిక్‌తో రైతుల వివరాలు అందుబాటులోకి వస్తాయి. అంతేగాక ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో కూడ రైతుల వివరాలు ఎంటర్ చేయగానే పంటకు సంబందించిన వివరాలు కనబడుతాయి. ఈ విధానం ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వలన ఎలాంటి డాక్యుమెంట్ ఖర్చు ఉండదు.

### ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి

రైతులు పార్మర్ రిజిస్ట్రేషన్ వివరాలను సంబందిత ఏఈవో లేదా ఏవోల వద్ద వివరాలు సమర్పించి పార్మర్ ఐడి కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం రైతు తన పట్టాపాసుపుస్తకంతో పాటు, ఆధార్‌కార్డు, మొబైల్ నెంబర్ ఆధార్‌కార్డుకు అనుసంధానం చేసి ఉండాలి. ఇవన్నీ ఉన్నట్లయితే రైతు ఐడి నమోదు చేసుకోవచ్చు. ప్రస్తుతం వ్యవసాయాధికారులే వివరాలు నమోదు చేస్తున్న రానున్న రోజుల్లో మీ సేవా కేంద్రాలలో రైతు ఐడి నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది.

### ఓటిపీలకు అంతరాయం

గ్రామాలలో రైతుల వివరాలు నమోదు చేసుకునేందుకు వ్యవసాయాధికారుల దగ్గరకు వస్తుండటంతో రైతుల మొబైల్ పోన్లకు ఓటిపి రావాల్సి ఉంటుంది. కొన్ని సమయాలలో సరిగ్గా ఓటిపి రాకపోవడంతో సేవలకు అంతరాయం కలుగుతుంది. దీంతో రైతు ఐడి నమోదు చేయడం నిదానంగా సాగుతోంది.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ..
# గాడి తప్పుతున్న పాలన

● సమయపాలన పాటించక ప్రజల ఇబ్బందులు ● ప్రతీ పనికి కాసులతో ముడిపెడుతున్నారని ఆరోపణలు ● ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీతో వెలుగు చూసిన వైనం




ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం




ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయం

ఎడపల్లి, మే 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పాలన గాడి తప్పుతోంది. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాల్సిన ఆయా శాఖల అధికారులు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కీలక శాఖలైన రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే మిగతా శాఖల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మండల స్థాయి అధికారులు మండలంలోనే ఉంటూ సమయపాలన పాటించాలన్న నిబంధన ఉన్నా, ఇది ఎడపల్లి మండలంలో ఆచరణకు నోచుకోవడం లేదు. జిల్లా కేంద్రాల ఇతర ప్రాంతాల నుండి అధికారులు మండల కేంద్రానికి వచ్చే సరికి మద్యాహ్నం 12 అవుతుంది. ఫలితంగా కార్యాలయాలకు పనుల కోసం ఉదయాన్నే వస్తున్న ప్రజలు అధికారులు వచ్చే వరకు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది.

● ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో..

మండల స్థాయి అధికారులు కార్యాలయానికి ఎప్పుడు వస్తున్నారో తిరిగి విధులు ముగించుకుని ఎప్పుడు వెళ్తారో తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. అధికారులు సమయపాలన పాటించడం లేదన్న విషయం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అకస్మిక తనిఖీతో తేటతెల్లమైంది. కీలక శాఖలైన రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల అజమాయిషీ నిర్వహించే అధికారులే లేకపోవడం ఎమ్మెల్యేని విస్తు పోయేలా చేసింది. అధికారుల పనితీరుపై మండలంలో మొదటి నుండి విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయినా అధికారుల పనితీరులో ఏమాత్రం మార్పు రాలేదు. చివరికి ఈ విషయం ఎమ్మెల్యే చెంతకు చేరడంతో ఆయనే స్వయంగా తనిఖీ నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యే సడన్ విజిట్‌లో భాగంగా ఇద్దరు కీలక అధికారులు లేకపోవడం వారి సమయపాలనకు నిదర్శనంగా నిలుస్తోంది.

● సర్వేయర్ తీరుపై విమర్శల వెల్లువ

తహసీల్దార్ కార్యాలయంలో హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి(ఫైల్)



మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న ఓ అధికారి పని తీరుపై సైతం విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. కాసులు ఇస్తే తప్ప ఫైళ్లు ముందుకు కదలడం లేదన్న ఆరోపణలు సైతం ఆయనపై ఉన్నాయి. సర్వేయర్ వ్యవహారశైలి మొదటి నుండి ఇలానే ఉండడంతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాసులు ఇస్తే పనులు త్వరగా చక్కబెడుతున్న సర్వేయర్ సామాన్యుల పనులను మామూలుగా తీసుకుంటున్నారు. కాసులు ఇవ్వకపోతే నెలల తరబడి కూడా ఫైళ్లు కార్యాలయం టేబుళ్లపేనే దర్శనమిస్తున్నాయి. తమ పనులు చేయాలని సామాన్యులు మొర పెట్టుకున్నా సర్వేయర్ కనికరించడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారయ్యిందో అర్థం చేసుకోవచ్చు. కాసుల కక్కుర్తితో విధులు నిర్వహిస్తున్న సదరు సర్వేయర్‌పై సమగ్ర విచారణ జరిపితే అసలు విషయం బహిర్గతం కానుంది. ఎన్ని రోజులుగా ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయో తేటతెల్లమయ్యే ఆస్కారం ఉంది.

● జోరుగా ఎన్ఎస్ఎఫ్ భూముల రిజిస్ట్రేషన్

బోధన్ డివిజన్‌లోని నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్‌లు నిలిపి వేయాలని గతంలోనే కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎడపల్లి మండలంలో మాత్రం ఎన్.ఎస్.ఎఫ్. భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్‌లు జోరుగా కొనసాగుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించి ఎన్.ఎస్.ఎఫ్. భూములకు రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు మధ్యవర్తుల ప్రోద్భలంతో ఎన్.ఎస్.ఎఫ్. భూముల రిజిస్ట్రేషన్‌లు నిర్వహిస్తున్నారన్న విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. రిజిస్ట్రేషన్ చేసే కీలక అధికారితో పాటు మధ్యవర్తులు సైతం కాసులు తీసుకుంటూ రిజిస్ట్రేషన్‌లు చేయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మండలంలో ప్రతి రోజు ఎన్.ఎస్.ఎఫ్. భూముల రిజిస్ట్రేషన్‌లు చేస్తుండడంతో అటు అధికారితోపాటు ఇటు మధ్యవర్తులకు కాసులు కలిసి వస్తున్నాయి. ఎన్.ఎస్.ఎఫ్. భూముల రిజిస్ట్రేషన్ తంతు బహిరంగంగానే కొనసాగుతున్న పాలకులు, జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. అన్నీ సక్రమంగా ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ చేసేందుకు సవాలక్ష కొర్రీలు పెడుతున్న రెవెన్యూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఎన్.ఎస్.ఎఫ్. భూములు రిజిస్ట్రేషన్ చేస్తున్నారంటే ఆంతర్యం ఏమిటో చెప్పకనే చెప్పవచ్చు. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేస్తే మండల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏం జరుగుతుందో బహిర్గతం అయ్యే ఆస్కారం ఉంది. అవినీతికి ఆజ్యం పోసేలా మండల స్థాయి అధికారులు వ్యవహరించే తీరుకు కళ్లెం వేయకపోతే సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలు అందని ద్రాక్షలా మారే అవ కాశం ఉంటుంది. మండల అధికారుల పనితీరుపై జిల్లా అధికారులు దృష్టి సారించి మండలంలో ప్రభుత్వ అధికారుల పాలనను గాడిలో పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.




గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీడీవో కార్యాలయం

# పేరుకే మండల కేంద్రం!

● మహమ్మద్‌నగర్‌లో పక్క భవనాలు లేక అవస్థలు
● ఫర్నిచర్, వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

మహమ్మద్‌నగర్, మే 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నూతనంగా ఏర్పాటైన మండలాల్లో మహమ్మద్ నగర్ మండలం ఒకటి. మండలం ఏర్పడిన పక్క భవనాలు కాని లేకపోవడంతో పాత భవనాలలోనే కార్యాలయాలు కొనసాగిస్తూ ప్రజలకు ఉద్యోగులు సేవలను అందిస్తున్నారు. తహసీల్థార్ కార్యాలయం తాత్కాలికంగా మహిళ సమైక్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కార్యాలయాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల విద్యావనరుల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేశారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంను రైతువేదికలో ఏర్పాటు చేశారు. మండలం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు నూతన భవనాలు ఏర్పాటు చేయలేదు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన ఫర్నిచర్, మౌలిక వసతులు లేక ఉద్యోగులు సమస్యలతో సతమతమవుతూ కాలం వెల్లదీస్తున్నారు. నూతన మండలంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల కోసం పరిపడ ప్రభుత్వ స్థలం కూడా లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల పక్కభవనాల నిర్మాణం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.



సమైక్య భవనంలో ఏర్పాటుచేసిన తహసీల్దార్ కార్యాలయం

# హిందువులుగా జన్మించడం అదృష్టంగా భావించాలి

● జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతీ స్వామీ

నందిపేట, మే 16 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో హిందువులుగా జన్మించడం అదృష్టంగా భావించాలని జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతీ స్వామీ వెల్లడించారు. నందిపేట మండలకేంద్రంలోని రాంనగర్‌లో నూతనంగా నిర్మించిన సీతారామ చంద్ర స్వామి దేవాలయ యంత్ర, మూర్తి, శిఖర, ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యారణ్య భారతీ స్వామీ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా గణపతి పూజ, యంత్ర, విగ్రహ, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, కుంభాభిషేకం, పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతీ స్వామీ భక్తులకు ప్రవచనాలు చేశారు. ప్రపంచంలోనే భారత దేశ సాంస్కృతి గొప్పదని తెలిపారు. విజ్ఞానంతో కూడిన పనులు చేస్తే మనస్సాశాంతి లభిస్తుం దన్నారు. సెల్ ఫోన్ చార్జీతో ఎంత శక్తి వస్తుందో, దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో చేసిన మంత్రాలతో ఆలయాలకు అంతే శక్తి లభిస్తుందని చెప్పారు. పూర్వ జన్మలో చేసిన పాపాలే నేడు రోగాల రూపంలో వస్తున్నాయని, ఆచారాలు సాంప్రదాయాలు పాటించినప్పుడే ఫలితం దక్కుతుందని విద్యారణ్య భారతీ స్వామి చెప్పారు. గంగా జలం పవిత్రతను గురించి ఆయన భక్తులకు ఉదాహరణలతో వివరించారు. అనంతరం ప్రతీ ఒక్కరిని ఆయన నేరుగా ఆశీర్వదించారు. ప్రసాదవితరణ కొనసాగించారు. అనంతరం జరిగిన అన్నదానంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్, ఆర్మూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.




రాంనగర్‌లో పూర్ణాహుతి నిర్వహిస్తున్న విద్యారణ్య భారతీ స్వామి, కలశ పూజ చేస్తున్న దృశ్యం

## వ్యవసాయ శాఖలో ఆరుగంటల పాటు సుదీర్ఘ విచారణ

● జేడీఏ, ఏడీఏ కార్యాలయంలో విచారణ
● బాధితులకు న్యాయం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని టీజీవో కమిషన్‌కు వినతి

నిజామాబాద్ అర్బన్, మే 16 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ వ్యవసా య శాఖ రూరల్ ఏడీఏ ప్రదీప్‌పై ఆరోపణలు, నిర్లక్ష్య విధులు, వేధిం పులపై వ్యవసాయ శాఖ అధికారులు విచారణ జరిపారు. రెండు రోజుల క్రితం నిజామాబాద్ రూరల్ ఏడీఏ ప్రదీప్‌పై గతంలో ధర్పల్లి ఏవోగా పని చేసిన ప్రవీణ్ గుండెపోటుతో మరణించగా అతని కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన ప్రయోజనాలను అందించడంలో నిర్లక్ష్యం చేయడం, వేధింపులకు పాల్పడ్డారని బాధితులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన విషయం విధితమే. బాధిత కుటుంబం జిల్లాలోని అన్ని మం డలాల వ్యవసాయాధికారులు, టీజీవోలు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మం తును కలిసి గురువారం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఉన్న ఫళంగా వ్యవసాయశాఖ కమీషనర్‌కు సంబంధిత ఆరోప ణలు, నిర్లక్ష్య విధులపై విచారణ జరపాలని కోరారు. కమిషనర్ ఆదేశాల మేరకు విచారణ అధికారులుగా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ బి. సింగారెడ్డి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శివాజీ పాటిల్‌ను కమిషన్ సభ్యులుగా నియమించారు. శుక్రవారం ఇద్దరు సభ్యుల కమిషన్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో విచారణ జరిపారు. మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ రాత్రి వరకు కొనసాగింది. జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంతో పాటు రూరల్ ఏడీఏ కార్యాయలంలోని అధికారులు, ఉద్యోగులను కమిషన్ సభ్యులు ఒక్కొక్కరిగా పిలిచి విచారణ జరిపారు.

## ప్రైవేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

నిజామాబాద్ అర్బన్, మే 16 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారంజిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీ నాగజ్యోతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు నవీన్ కృష్ణ, రమేష్, కార్తీక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కే రన్

నిజామాబాద్ అర్బన్, మే 16 (ఆంధ్రజ్యోతి): హైపర్ టెన్షన్‌పై అవగాహన కోసం నగరంలోని మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ రావు తెలిపారు. మెడికవర్ ఆస్పత్రిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా మే 17న ప్రపంచ హైపర్ టెన్షన్ డే (బీపీ దినోత్సవం)ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకే శనివారం హైపర్ టెన్షన్ డే సందర్భంగా నగరంలోని మెడికవర్ ఆస్పత్రి నుంచి పూలాంగ్ చౌరస్తా వరకు అక్కడి నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వారికి అవగాహన కల్పించేందుకే మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు.

## సీపీని కలిసిన జైలు సూపరింటెండెంట్

నిజామాబాద్ అర్బన్, మే 16(ఆంధ్రజ్యోతి): పోలీసు కమిషనర్ సాయి చైతన్యను జైలు సూపరింటెండెంట్ దశరథం శుక్రవారం పోలీసు కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ చింతల దశరథంను సీపీ స్వాగతిస్తూ అభినందించారు.

## జేఎల్ఎంకు నివాళులు అర్పించిన విద్యుత్ ఉద్యోగులు

సుభాష్‌నగర్, మే 16 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విధుల్లో భాగంగా విద్యుత్ ప్రమాదంలో మరణించిన అసిస్టెంట్ లైన్‌మెన్ మహేందర్‌కు విద్యుత్ ఉద్యోగులు నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని పవర్ హౌస్ కంపౌండ్ కార్యాలయంలో మహేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ సూపరింటెండెంట్ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేందర్ మరణించడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి విద్యుత్ ఉద్యోగులంతా వెన్నుదన్నుగా ఉంటారని తెలిపారు. విద్యుత్ సిబ్బంది పనులు చేసినప్పుడు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో డీఈలు శ్రీనివాస్, రమేష్, వెంకటరమణ, ఎస్ఏవో శ్రీనివాస్, జేఏసీ నాయకులు రఘునందన్, తోట రాజశేఖర్, రాజేందర్, కాశీనాథ్, సురేష్ కుమార్, శ్రీధర్, రాజేందర్, నగేష్ కుమార్, చంద్రశేఖర్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

మోపాల్, మే 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన చేపట్టనున్న సార్వత్రిక సమ్మెతో పాటు గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, వేల్పూర్ భూమయ్య అన్నారు. శుక్ర వారం మోపాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానా లకు పాల్పడుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో తెచ్చిర మూడు నల్ల చట్టాలను రైతు ఉద్యమం ఫలితంగా వెనక్కి తీసుకుని రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తిరిగి దొంగచాటుగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో వ్యవసాయరంగాన్ని బజారు పాలు చేసే చట్టాన్ని తీసుకువస్తుందన్నారు. మోడి సర్కార్ పెట్టుబడిదారులకు ఊడిగం చేయడాన్ని వ్యవసాయరంగాన్ని ఆదాని, అంబానీలకు అప్పజెప్పడానికి కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని దేశ వ్యాప్తంగా రుణాలను మాఫీచేయాలని, రైతులను రుణవిముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. దేశంలో కార్మిక వర్గం పోరాడి తెచ్చుకున్న చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఎలాంటి హక్కులు లేకుండా చూస్తుందని మండిపడ్డారు. ఈనెల 20వతేదీన చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయ కులు ఎర్రన్న, నారాయణ, గంగమల్లు, చిన్నయ్య, మల్లయ్య, మహేష్, గంగారాం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన ప్రభుత్వం'

నిజామాబాద్ కల్చరల్, మే 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి కృషిచేస్తామని మహిళల ఆత్మ గౌరవం పెంపొం దిస్తామని చెప్పి మహిళల ఆత్మాభిమానం దెబ్బతీసిందని ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు రమ, పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. అందాల పోటీల్లో పాల్గొన్న మహిళలకు తెలంగాణ ఆడపడు చులతో కాళ్లు కడిగించి ప్రభుత్వం పరువు తీసిందని అన్నారు. అందాల పోటీని వ్యతిరేకించినప్పటికీ ప్రభుత్వం డబ్బు వృథా చేస్తూ ఎంతో ఆర్భాటంగా వేడుకలు నిర్వహించడం శోచనీయమని అన్నారు. పేద మహిళలు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంటే డబ్బును అందాల పోటీకి వెచ్చించడం సమంజసం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

● నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్

సుభాష్‌నగర్, మే 16 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్నది వర్షాకాలం కావడంతో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పూడిక తీత పనులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచిం చారు. నీరు నిలిచిపోకుండా చూడాలన్నారు. నగరమంతటా పరిశు భ్రతను పాటించాలని కార్మికులకు సూచించారు. నగరంలోని సర్కిల్ 3 డివిజన్ 28, సర్కిల్ 5 డివిజన్ 60, మాధవనగర్ డివిజన్ 4, కంఠేశ్వర్ లక్ష్మీప్రియనగర్ తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు.


పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్

# గణపతి ఆలయాల్లో సామూహిక సంకష్టపూజలు

నిజామాబాద్ కల్చరల్, మే 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా గణపతి ఆలయాల్లో శుక్రవారం సంకష్టహర చవితి పూజలు భక్తి ప్రపత్తులతో సాగాయి. ఆలయాల్లో కొలువుదీరిన గణపతికి వేద పండితులు వేదమంత్రోచ్చరణలతో పంచామృతాభిషేకాలు నిర్వహించి విశేష గరిక, పుష్పార్చన పూజలు చేశారు. పలు ఆలయాల్లో గణపతి అధర్వన శీర్షంతో గణపతి హోమాన్ని నిర్వహించి అన్నదానాలు జరిపారు. జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ గణపతి క్షేత్రంగా విరాజిల్లుతున్న సార్వజనిక్ గణేష్ ఆలయంలో వేద పండితులు పశుపతి శర్మ వేదమంత్రాలతో గణపతికి అభిషేకం నిర్వహించి అష్టోత్తర శతనామాలతో గరిక పూజ చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మహిళ భక్తులచే సామూహిక సంకష్టహర చతుర్థిపూజలు చేయించారు. భక్తులు రాత్రి చంద్రుడిని దర్శించుకొని ఉపవాసం వీడారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల శుభంకరోతి కళ్యాణం గణపతి ఆలయం, బోర్గాం (పి)లోని లక్ష్మీగణపతి ఆలయం, బొడ్డెమ్మ చెరువు వద్ద గల మహాగణపతి ఆలయం, న్యూ హౌసింగ్ బోర్డులోని గణపతి ఆలయం, పద్మనగర్‌లోని సిద్ధివినాయక ఆలయం, బ్రహ్మపురిలోని వరసిద్ధి వినాయక ఆలయం, గూపన్‌పల్లిలోని గణపతి ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో సంకష్టపూజలు నిర్వహించారు.


సామూహిక సంకష్టపూజలు చేస్తున్న మహిళలు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

మోపాల్, మే 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాడ్సి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేశారు. పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మండల స్థాయి అధికారులు లబ్దిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వాటికి భూమిపూజ చేశారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5లక్షల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో రాములు నాయక్ సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మాణం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు, స్థానిక సర్పంచ్ శశాంక్, మాజీ ఎంపీటీసీ గంగాధర్, వీడీసీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, జగదీష్, లబ్దిదారులు ఉన్నారు.

**డిచ్‌పల్లి :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పను లను త్వరితగతిన పూర్తి చేయాలని ఇప్పటికే లబ్దిదారుల ఎంపిక పూర్తి అయిన కారణంగా నిర్మాణాలను నాణ్యతతో చేపట్టేల అధికా రులు చొరవ చూపాని మాజీ ఎంపీపీ కంచె ట్టి గంగాధర్ అన్నారు. రాంపూర్ లో ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు లబ్దిదారులు నిర్మించుకునే ఇళ్లస్థలాల వద్ద కంచెట్టి గం గాధర్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో భుక్యలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ముల్లంగి నర్సయ్య, విండో చైర్మన్ రాంచం దర్ గౌడ్, కార్యదర్శి దత్తాద్రి, కార్యదర్శి దివ్య, వీడీసీ చైర్మన్ ఆశన్న పాల్గొన్నారు.


బాడ్సిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**నిధుల మంజూరు పట్ల హర్షం..**

రాంపూర్ గ్రామంలో శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయ నిర్మాణానికి ఎండోమెంట్ ద్వార నిధులు మంజూరు కావడం పట్ల గ్రామ వీడీసీ చైర్మన్ ఆశన్న, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి గత రెండేళ్లగా నిధులు మంజూరు లేకా పనులు నిలిచి పోయాయని గ్రామస్థులంతా చందాలు వేసు కొని ఆలయనిర్మాణం చేపట్టారని 28 లక్షల రూపాయలు ఆలయ పునర్ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడం అభి నందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు రాజ్‌కుమార్, రాజు, నర్సయ్య, గంగాధర్, తిరుపతి, గోవింద్, దత్తాద్రి, బక్కన్న, రాజరెడ్డి, బీరయ్య, పాల్గొన్నారు.

**సిరికొండ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇళ్ల పథకంలో ప్రభు త్వం మంజూరు చేసిన పత్రాలను శుక్రవారం మండలంలోని మూడుగ్రామాల్లో కాంగ్రెస్ నాయ కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సిరికొండలో దేగం సాయ న్న, గ్మామ శోభన్, దిగంబర్, రాము, చీమన్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ జీతేం దర్‌సింగ్, మాజీ ఎంపీటీసీ మాద శ్రీనివాస్ నందిలాల్, శ్రీనివాస్‌రెడ్డి, పంచా యతీ కార్యదర్శి, మైలారంలో బంగ్లా నర్సా రెడ్డి, సుగ్గెం రవి, నర్రారెడ్డి, జెన్ను శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి తిరుపతి అద్వార్యంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ

సిరికొండ మే 16 (ఆంధ్రజ్యోతి): మండల రైతాంగానికి శనివారం జీలుగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధి కారి నర్సయ్య తెలిపారు. మండలంలోని సిరికొండ,తూంపల్లి సహకార సంఘాల పరిదిలోని రైతులతో పాటు హొన్నాజిపేట్ పీఏసీఎస్ పరిదిలోని గడ్కోల్,ముషీర్‌నగర్ గ్రామాల రైతులకు జీలుగ విత్తనాలను పంపిణి చేస్తున్నమని వ్యవసాయ అధికారి తెలిపారు.సిరికొండ సహకార సంఘంలో ఆరువందల బస్తాలు,తూంపల్లి సహకార సంఘంలో మూడువందల బస్తాలు,గడ్కోల్లో వంద బస్తాలను సిద్ధంగా ఉంచినట్లు నర్సయ్య వివరించారు. శనివారం ఉదయం నుండి సహకార సంఘాల పరిదిలోని రైతులు రైతు వేదికలో, తూంపల్లి లో రైతులకు పర్మిట్లను జారి చేస్తామన్నారు.పాస్‌బుక్,ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తీసుకరావాలని ఆయన రైతులను కోరారు. 30 కిలోల బస్తాకు 50 శాతం సబ్సీడీ ద్వారా ధర రూ 2137.50లు ఉన్నదని వ్యవసాయ అధికారి నర్సయ్య తెలిపారు.

**డిచ్‌పల్లి :** మండలంలోని ఘన్‌పూర్ సొసైటీ గోదాములో సొసైటీ చైర్మన్ రాంచందర్ గౌడ్, బర్ధిపూర్‌లో విండో చైర్మన్ రామకృష్ణలు శుక్రవారం రైతులకు 50శాతం సబ్సీడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. రైతులు ఈ అవకాశం సద్వి యోగం చేసుకొని వారు కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్నొళ్ల నర్సయ్య, కంచెట్టి గంగాధర్, డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, డైరెక్టర్ రాజేశ్వర్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వెంకటస్వామి, గంగాధర్, లింబాద్రి, హరీశ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్, మే 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో విద్యుత్ సబ్ స్టేషన్‌ల మరమ్మతుల్లో భాగంగా నగరంలో శనివారం విద్యుత్ సర ఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర టౌన్ 1, టౌన్ 2 ఏడీఈ చంద్రశేఖర్, ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని తిలక్‌గార్డెన్, సుభాష్‌నగర్, దుబ్బ, న్యూ హౌసింగ్‌బోర్డు, ముబారక్‌నగర్, పవర్‌హౌస్, మిర్చి కంపౌండ్, అర్సపల్లి, వినాయ క్‌నగర్, బోర్గాం సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## క్రీడలతో స్నేహభావం : డిచ్‌పల్లి ఎస్సై

డిచ్‌పల్లి, మే 16(ఆంధ్రజ్యోతి) : యువతక్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని క్రీడలు స్నేహభావం పెంపొందుతుందని డిచ్‌పల్లి ఎస్సై ఎం.డీ షరీఫ్ అన్నారు. శుక్రవారం ఘన్‌పూర్‌లో జీపీఎల్ నిర్వహిం చిన క్రీడాపోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండి క్రీడాపోటీలకు దగ్గర కావాలని మొబైల్ ఫోన్‌లకు దూరం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. యువత ద్వారనే గ్రామా లభివృద్ధి సాధ్యమని చిన్నపిల్లలు వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో యువసేన యూత్ గంగాధర్, రామకృష్ణ, హరీశ్, నరేశ్, గంగామోహన్, పృథ్వి, రమన, గంగాదాస్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించండి


పాల్గొన్న ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది

మోపాల్, మే 16 (ఆంధ్రజ్యోతి): బడిఈడు పిల్లలను బడిలో చేర్పిం చాలని ప్రభుత్వ ప్రాథమిక ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగా హన కల్పించారు. శుక్ర వారం మండలంలోని ముద క్‌పల్లి గ్రామంలో ఉపాధ్యా యులు వాడవాడ తిరుగు తూ బడిఈడు పిల్లలు కనిపిస్తే వారిని తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లి పిల్లలను బడియట తిరగనివ్వద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం భోజనం వసతిని కూడా కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలతో పాటు వసతిగృహాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వివరిం చారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు అన్నిరకాల వసతులను కల్పిస్తుందని అన్నారు. తమ పిల్లలను మంచిగా చదివిపించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచిం చారు. పిల్లలను పాఠశాలకు పంపకుండా బయటకు పనికి పంపించినట్లయితే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.

## డిగ్రీ పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి, మే 16(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ యూనివర్సిటీ పరిధి లోని డిగ్రీ సీబీసీఎస్ బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ , బీసీఏ 2,4,6 సెమి స్టర్ రెగ్యూలర్, 1,3,5 బ్యాక్‌లగ్ సెమిస్టర్ 2020-2024 బ్యాచ్ లకు శుక్ర వారం పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం జరిగిన పరీక్షలకు 7189 విద్యార్థులకు గాను 6709 మంది పరీక్షలకు హాజరుకాగ, 460 విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 829 విద్యార్థులకు గాను 724 మంది హాజరయ్యారు. కాగ 108 గైర్హాజ రయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

## సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

(ఐదో పేజీ తరువాయి)

జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం విలువ రూ.1839 కోట్లు కాగా, రూ.1548కోట్ల బిల్లు మొత్తాలను రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయని వివరించారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, 2.13 కోట్ల గన్నీ బ్యాగులు వచ్చాయని తెలిపారు. ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని, ధాన్యం తరలింపునకు సంబంధించి లారీల కొరత తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని, అన్ని కేంద్రాలలో సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండేలా, మిల్లుల వద్ద త్వరగా ధాన్యం దిగుమతి చేసుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి రాష్ట్రంలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం సాగయ్యిందని అన్నారు. రాష్ట్రంలో 60.14లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలను సేకరించడం జరిగిందన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో పోలిస్తే ఈసారి దాదాపు రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరుపుతున్నామని తెలిపారు. 2022-23యాసంగిలో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరుగగా, 2023-24లో 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయన్నారు. ఈ ఏడాది యాసంగికి సంబంధించి ఇప్పటికే 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. మరో రెండు వారాల పాటు ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా, ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా సాఫీగా కొనుగోళ్లు పూర్తయ్యేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని కోరారు. కాగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పర్యవేక్షణ జరపాలని, నాణ్యమైన బియ్యం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ మంజూరీలు తెలపాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి, డీఎస్‌వో అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీవో శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏడీ గంగుబాయి పాల్గొన్నారు.

## డెంగ్యూపై ప్రజలకు అవగాహన


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

మోపాల్, మే 16 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రజలు డెంగ్యూ బారి నపడి అనారోగ్యాల పాలుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సూచించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది గ్రామ స్తులకు డెంగ్యూ పట్ల అవగాహన కల్పించారు. ప్రజలు పరిసర ప్రాం తాలను పరిశుభ్రంగా ఉంచుకోవాని అన్నారు. నీటినిల్వ ఎక్కువగా గుంతల్లో ఉంచుకోవగడం వల్ల దోమలు తయారై ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతిస్తాయని అన్నారు. చాలామంది దోమలకాటుతో అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని సూచించారు. మన ఇంటిచుట్టు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను పాడేయవద్దని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పుష్ప, సంపూర్ణ, విజయలక్ష్మి, సుధ, శారద, స్వప్న, తదితరులు ఉన్నారు.

**సిరికొండ :** ప్రపంచ డేంగి దినోత్సవం సందర్భంగా సిరికొండలో ఆరోగ్య కార్యకర్తలు ఊరేగింపు నిర్వహించారు. ఆసుపత్రి నుంచి సిరి కొండ సుబాష్‌చంద్రబోస్ విగ్రహం వరకు ర్యాలీగా వస్తూ దోమలు పుట్టకుండ, కుట్టకుండా చేద్దాం,దోమలను నివారిద్దాం-డేంగీ రాకుండ కాపాడుకుందాం అంటూ ఆరోగ్య కార్యకర్తలు నినాదాలు చేశారు. మానవహారంగా ఏర్పడి ప్రజలకు డేంగీ పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసిన డీఎం

సిరికొండ మే 16 (ఆంధ్రజ్యోతి) : సిరికొండలో విద్యార్థులకు నిజామాబాద్ ఆర్టీసీ డీఎం ఎస్.ఆనంద్ పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. నిజామాబాద్ ఆర్టీసీ డీపో-1 మేనేజర్ బీ.ఎస్.ఆనంద్ శుక్రవారం సిరికొండలో ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు బస్టాండ్ పరిసరాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. బస్టాండ్‌లో పరి శుభ్రం చేస్తున్నందున ఆయన సిబ్బందిని మెచ్చుకున్నారు. ఇంట ర్మీడియట్, హైస్కూల్ విద్యార్థులకు పెన్నులను, పెన్సిళ్లను పంపిణీ చేశారు. సమ్మర్ లో జరిగే కోచింగ్ క్లాస్‌లను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఆయన వెంట కంట్రోలర్ బాస లింగం ఉన్నారు.


## చికెన్ ధరలు



| రకం | : లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
| --- | --- | --- | --- |
| సుగుణ (కిలో) | : రూ.130 | రూ.240 | రూ. 260 |
| వెన్‌కాబ్(కిలో) | : రూ.140 | రూ.250 | రూ. 270 |



## బంగారం ధరలు



| బిస్కెట్ (10 గ్రా.) | ఆర్నమెంట్(10 గ్రా.) | వెండి(10 గ్రా.) |
| --- | --- | --- |
| రూ.95,200 | రూ.87,800 | రూ.1000 |

## సినిమా గైడ్ నిజామాబాద్

**పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్**

స్ర్కీన్-1 :మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (10.10)
సింగిల్ (1.40,7.55)
మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (4.25,10.40)
స్ర్కీన్-2 : డెవిల్స్ డబుల్ నెక్ట్స్ లెవల్ (11.55, 10.50)
: లవ్‌లీ (2.45) : సింగిల్ (5.15)
:మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (7.20)
స్ర్కీన్-3 : లెవన్ (11.40)
: శుభం (2.35, 8.05) : 23 (5.15)
: ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (10.45)
స్ర్కీన్-4 : ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (తెలుగు) (11.20, 1.50)
: హిట్-3 (4.20, 10.05)
: ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (7.35)

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..**

స్ర్కీన్-1 : సింగిల్ ( 1.30, 7.30)
లెవన్ ( 4.40,10.30)
స్ర్కీన్-2 : సింగిల్ (11.00 4.30, 10.30)
: హిట్-3 (1.30, 7.20)
స్ర్కీన్-3 : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (10.20,1.30,4.30,7.30,10.40)

లలితామహల్ : శుభం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : సింగిల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హిట్-3 (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్